31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 01 ఏప్రిల్ 2026 పేజీలు : 8

## కొండగట్టు ముస్తాబు

**-చిన్న జయంతికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

**-నేటి నుండి చిన్న జయంతి ఉత్సవాలు ప్రారంభం**







**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31 :** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయంలో నేటి నుండి మూడు రోజుల పాటు జరిగే హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలకు కొండగట్టు ముస్తాబయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈఓ అంజనారెడ్డి మంగళ వారం తెలిపారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు భక్తులకు తాగు నీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృశ్య ఆలయ పరిసరాల్లో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం స్వామివారి -2లో

## మహాలక్ష్మి పథకంతో

# ఆర్థిక స్వావలంబన

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలు వురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అం దజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటు న్న మహిళలకు బహుమతు లు అందజేశారు.ఈ సంద ర్భంగా ఆర్టీసీ బస్సుల సేవ లు నిత్యం వినియోగిం చు కుంటున్న పలువురు మహి ళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 -2లో

## కౌశిక్ వర్సెస్ కాంగ్రెస్!!





**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీల మధ్య పోరు తారాస్థాయికి చేరింది. చివరికి ఇది ఎటు దారితీస్తుందోనే చర్చ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. క్రికెటర్ గా కెరీర్ ప్రారంభించి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కౌశిక్ రెడ్డి మొదటినుండి యువనేతగా సంచలనంగా మారారు. మొదట కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. నాడు ఆయన ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బలమైన మద్దతుదారుగా ఉన్నారు. కానీ ఇక్కడ ఈటెల రాజేందర్ రాజీనామా చేయడం ఉప ఎన్నికరావడంతో గులాబీ పార్టీ కౌశిక్ రెడ్డిని అస్త్రంగా మలుచుకుంది. నిజానికి నాటి ఉప ఎన్నికల్లోనే టికెట్ ఇద్దామని అనుకున్నప్పటికీ కొన్ని కారణాలవల్ల అప్పటి పరిస్థితుల్లో గెల్లు శ్రీనివాస్ కు టికెట్ ఇచ్చింది. ఎన్నికల్లో ఈటెల రాజేందర్ గెలవడంతో ఆయనకు అడ్డుకట్ట వేసేందుకు బి ఆర్ ఎస్ నాడు కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ, విప్ ఇచ్చింది. ఈటలపై పదునైన విమర్శలు చేయడంలో కౌశిక్ దూకుడుతో వ్యవహరించారు. ఎమ్మెల్సీగా విప్ గా ఆయన స్థానికంగా ప్రాబల్యం మరింత పెంచుకొని 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. కానీ బి ఆర్ ఎస్ రాష్ట్రంలో అధికారంలోకి రాకపోవడంతో ప్రతిపక్ష నేతగా కౌశిక్ అదే దూకుడును ప్రదర్శిస్తున్నారు. ప్రతినిత్యం ప్రభుత్వంపై -2లో

### ఆధ్యాత్మిక వాతావరణంలో

## భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి



**-చిన్న హనుమాన్ జయంతికి 914 మంది సిబ్బందితో పటిష్ట భద్రత.**

**-సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ.**

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు వద్ద చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 914 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బందోబస్తును 5 సెక్టార్లుగా విభజించి, 3 షిఫ్టుల వి ధానంలో పోలీసు సిబ్బందికి విధులు కేటాయించినట్లు వెల్లడించారు. జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే జిల్లా పోలీస్ అధికారుల దృష్టికి -2లో

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# వేగవంతం చేయాలి

**-జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, మల్లాపూర్, మార్చి 31:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. మల్లా పూర్ మండలంలోని ముత్యం పేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మంగళవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ లబ్ధిదారులకు మంజూరైనా ఇందిర మ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పద కం నిర్మించుకునే ప్రతి ఇంటికి తెలం గాణ ప్రభుత్వం రూ.5 లక్షలను అందజేస్తుందని తెలిపారు. ఇటుక, కంకర, బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగు ణంగా × ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు .ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెను కబడి ఉన్నట్లయితే వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. గడువులోపు వారికి కేటాయించిన టార్గె ట్లను చేరుకో వాలన్నారు. అనంతరం షుగర్ ఫ్యాక్టరీ లో ఉన్నటువంటి గోదాములను రబీ సీజ న్ లో వరి పంట నిల్వల కోసం పరిశీలిం చారు. మెట్ పల్లి ఆర్డీవో నరసింహారావు, హోసింగ్ పిడి ప్రసాద్, తాసిల్దార్ శ్రీని వాస్, ఇంచార్జ్ ఎంపీడీ వో జగదీష్, సర్పంచ్ పాల్గొన్నారు.

## కోటిలింగాల బిఆర్ఎస్ గ్రామ శాఖ ఎంపిక



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, మార్చి 31 :** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్,మాజీరాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామ బిఆర్ఎస్ నూతన కమిటిని మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రంగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు.గ్రామశాఖఅధ్యక్షుడుగా రాపాక సత్తయ్యను నియమించి శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ పత్తిపాక, వెంకటేష్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,బాలసాని సత్యం,కొప్పుల సురేష్, మూగల సత్యం, రాపాక కోటయ్య, ఉప సర్పంచ్ అడ్డగట్ల తిరుపతి,మాజీ ఉపసర్పంచ్, పోరండ్ల శ్రీనివాస్, రాపాక కొమురయ్య,రాపాక కోటయ్య,దాసరి సత్తయ్య, చింతకింది రాజేందర్, మంచి కట్ల శ్రీనివాస్,ఆవు నూరి రవి,ఎల్లం మల్లేష్, దాసరి రాజ్ కుమార్, రాపాక కోటయ్య, దాసరి శ్రీనివాస్, మేర సత్తయ్య, పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన మంథని మున్సిపల్ వైస్ చైర్మెన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ,మార్చి 31 :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మంథని మున్సిపల్ వైస్ చైర్మెన్,మంథని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముస్కుల సహేందర్ రెడ్డి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ లో కలసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అద్వకేట్ల పై జరుగుతున్న దాడుల నుంచి వారిని రక్షించేందుకు అసెంబ్లీ లో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను శాసన సభలో,శాసన మండలిలో ప్రవేశ పెట్టడం అభినందనీయమన్నారు.ఈ యాక్ట్ ద్వారా అడ్వకేట్లకు పూర్తి రక్షణ కలుగుతుందన్నారు.భవిషత్తులో అడ్వకేట్ ల పై దాడులు చెయ్యాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఈ యాక్ట్ కల్పిస్తుదన్నారు.ఈ యాక్ట్ ద్వారా అడ్వకేట్ లకు పూర్తి భరోసా కలుగుతుందన్నారు.ఈ సందర్భంగా మంత్రి కి మంథని బార్ అసోసియేషన్,అడ్వకేట్ల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కొండగట్టు ముస్తాబు



**మొదటి పేజీ తరువాయి....** ప్రసాదమైన లడ్డు నాలుగు లక్షల సిద్ధంగా ఉందన్నారు. హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున కొండగట్టుకు వస్తారు కావున మాల విరమణ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశామన్నారు. వాహనాల అత్యధికంగా ఉండడంతో కొండగట్టునుండి జేఎన్టీయూ వరకు పది చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు.మాలవిరమణకు అదనంగా అర్చకులను, తలనీలాలకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.

**వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు...**

మూడు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాల్లో భాగంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు.ఐదుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 80 మంది ఎస్ఐలతో పాటు 1000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

# కౌశిక్ వర్సెస్ కాంగ్రెస్!!

**మొదటి పేజీ తరువాయి....** విమర్శలు చేయడంతో పాటు పలు వివాదాల్లో ఇరుక్కుంటున్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై వేటువేయాలని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. గతంలో హైదరాబాదులోని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని సవాల్ చేయగా ఆయన కౌశిక్ రెడ్డి ఇంటిపై తన అనుచరులతో దాడికి వెళ్లడం సంచలనం రేపింది. కరీంనగర్లో జిల్లా పరిషత్ సమావేశంలోనూ ఆయన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ తో వివాదానికి దిగారు. తనను కౌశిక్ రెడ్డి బెదిరించారు అంటూ హనుమకొండ కు చెందిన కాంట్రాక్టర్ మనోజ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడం తదనంతరం కోర్టు కౌశిక్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయడం జరిగాయి. వీనవంకలో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేయగా ఆయన పోలీసు కమిషనర్ పై ఏసీపీ మాధవి పై తీవ్ర విమర్శలు చేశారు. వీణవంక ఘటనపై సి బి సి ఐ డి విచారణకు ప్రభుత్వం ఆదేశించగా తాజాగా మంగళవారం కౌశిక్ రెడ్డికి ఆయన అనుచరులకు పోలీసులు నోటీసులు అందజేశారు. అసెంబ్లీ లోను కడియం శ్రీహరిని కౌశిక్ రెడ్డి బెదిరించారంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేయడంతో ఆయనపై ఎథిక్స్ కమిటీ కి ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

**ఏం జరగబోతోంది?**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మంత్రులు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆయన తరచుగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, వివాదాలకు కేంద్ర బిందువుగా మారడంతో ఆయనను కట్టడి చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కొంతమంది ఆయనపై ఎథిక్స్ కమిటీ పేరిట స్పీకర్ ద్వారా అనర్హత వేటు కూడా వేయచ్చని, తద్వారా హుజురాబాద్ లో మరో ఉప ఎన్నిక వస్తుందని ప్రచారం కూడా చేస్తున్నారు. ఇదే జరిగితే రాష్ట్రంలో మరో సంచలనం జరిగే అవకాశం ఉంది. మరోవైపు వీణవంక సమ్మక్క జాతర కేసులో కౌశిక్ రెడ్డిని నాన్బెయిలబుల్ సెక్షన్ల కింద అరెస్టు చేయవచ్చనే ప్రచారం కూడా ఊపందుకుంది. తనకు తన కుటుంబ సభ్యులకు ఎలా నోటీసులు ఇస్తారంటూ కౌశిక్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు.

**నియోజకవర్గంలో ఏం జరుగుతోంది?**

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తరచుగా వివాదాల్లో ఇరుక్కోవడంపై స్థానిక గులాబీ పార్టీలో విస్మయం వ్యక్తమౌతోంది. ఇటీవలే కొందరు పార్టీ నేతలు కౌశిక్ వ్యవహార శైలి పై రహస్యంగా సమావేశమై అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు ప్రచారం జరిగింది. అలాగే ప్రస్తుత పరిస్థితులను తమకు అనుకూలంగా మలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అతను చూసి కౌశిక్ రెడ్డి పై వేటువేయాలని కాంగ్రెస్ శ్రేణులనుండి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు నియోజకవర్గాల పునర్విభజన అంశం కూడా చర్చకు వస్తోంది. ఇంకోవైపు కౌశిక్ రెడ్డి యువనేత కావడంతో ఆయన ఐడియాలజీ స్పీడ్ సీనియర్లకు అసలే నచ్చడం లేదు. ఈ గ్యాప్ ను ఆయన ఎలా సమన్వయం చేస్తారన్నది కూడా అర్థం కాని వ్యవహారంలా ఉంది. ఆయన తన స్పీడును, యాటిట్యూడ్ ను ఏమాత్రం తగ్గించడం లేదు. గులాబీ పార్టీ అధిష్టానం కూడా ఈ విషయంలో ఏమీ చేయలేని పరిస్థితి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కౌశిక్ రెడ్డి విషయంలో పరిస్థితులు ఎటు దారితీస్తాయోననే చర్చ స్థానికంగా ఆసక్తిని ఉత్కంఠను రేపుతోంది. కాగా నియోజకవర్గంలో తనపై పెరుగుతున్న వ్యతిరేకతను ఆయన ఎలా అధిగమిస్తారన్నది కూడా కార్యకర్తల్లో పార్టీ శ్రేణుల్లో ప్రశ్నార్థకంగా మారింది.

# మహాలక్ష్మి పథకంతో...

**మొదటి పేజీ తరువాయి...** నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. డీఆర్డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డీఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక వాతావరణంలో

## భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి

**మొదటి పేజీ తరువాయి...** తీసుకురావాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు, సూచనలు ఇస్తూ విధులు నిర్వర్తించాలని, ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ముఖ్యంగా దేవస్థానం, మాల విరమణ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో ఆంజనేయ స్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు.

**పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు...**

ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని, ట్రాఫిక్, పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బం ది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు. రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్, కోన్స్, స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా కాలి నడకన వచ్చే భక్తులు రోడ్డుపైన వెళ్ళే వాహనాలు గమనిస్తూ నడవాలని, హనుమాన్ దీక్ష తీసుకున్న దీక్షపరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయం లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టికర్స్ ను వారి బ్యాగులకు, జెండా కు అంటించడం జరిగింది. రోడ్డు కు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్ ,అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, కిరణ్ కుమార్, వేణు వివిధ జిల్లాలకు చెందిన సి.ఐలు, ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వాహనదారులు పాటించాలి





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి31. :** రోడ్డు భద్రత వాహనదారులు పాటించాలి అని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ బాలాజీ నాయక్ అన్నారు."అరైవ్ – అలైవ్ " ఫేజ్--3లో భాగంగా పలు వాహనచోద కులకు మంగళవారం కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించేం దుకు నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" మూ డో దశ కార్యక్రమంలో భాగంగా, కమాన్ పూర్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతను ఉద్దేశించి ప్రసంగించారు.రో డ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొ న్నారు.

# కనుల పండువగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం

**-రథబలి హరణం ,వేధమత్రోచరణ మధ్య రథయాత్ర**
**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-జాతరలో పాల్గొన్న భక్తులు,గ్రామస్తులు**





**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మార్చి (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మెదలు రాత్రి 12 గంటల వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది.యజ్ఞ అర్చకులు చక్రపాణి మాదవ చార్యులు,డింగిరి లక్ష్మణమూర్తి చార్యులు స్వామివారి ములవిరార్ కు పంచామృతలతో అభిషేకం చేసీ ఉత్సవమూర్తులను ప్రత్యేక పుజలు నిర్వహించారు. రాత్రి రథయాత్ర కోసం బలిహరణం చేసి వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ లను రథంలోకీ తిసుకోచ్చి రథబలి తదితర పుజలను వేధమత్రోచరణ మధ్య నిర్వహించారు. అనతరం గ్రామంలోని ప్రధాన విదు లలో స్వామి వారి రథయాత్ర జరిగింది. స్వామి వారు అలయంకు చెరిన తర్వాత అర్చకులు స్వామి వారి ఉత్సవముర్తుల తో నృత్యం చేశారు.అనతరం పడిత సత్కరం జరిగింది,జాతర వేడుకలలో భక్తులు,గ్రామస్తులు పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బండి రాజేష్ దేవలయ కమిటీ సభ్యులు,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజాప్రతి నిధులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ పొన్నం అశోక్ గౌడ్‌కు సన్మానం



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి,31 :** తొలిసారిగా రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గా గెలిచిన తర్వాత పొన్నం అశోక్ గౌడ్ కరీంనగర్ జిల్లా కోర్టు కు వచ్చిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యం లో జిల్లా కోర్టు న్యాయవాదుల సమావేశ మందిరంలో బుధవారం పొన్నం అశోక్ గౌడ్ నీ శాలువ, పూల బొకే లతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన న్యాయ వాదులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. బార్ కౌన్సిల్ కోసం కృషి చేస్తున్నట్లు దానికోసం మీరంతా వెంట ఉండాలని కోరారు. అనంతరం పలువురు న్యాయవాదులు అశోక్ గౌడ్ నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు భుక్య రజనీస్, కొత్త ప్రకాశ్, కె శంకర్, సృజన్, గౌతం రాజ్, సీనియర్ న్యాయవాదులు పి ప్రభాకర్ రావు, పి సజన్ కుమార్, పెంచల లక్మన్ రావు, కూర శ్రీనివాస్ రెడ్డి, గంజి స్వరాజ్ బాబు, బి నర్సింహ రెడ్డి, పి వేణు గోపాల్, ఉప్పుల అంజన్ కుమార్, టి పవన్, పి రాజన్న, కె శ్రీనివాస్, వి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మితాయిలు పంపిణీ చేశారు.

# మహిళల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 31 :** తెలంగాణ రాష్ట్రంలోని మహిళల సమగ్రఅభివృద్ధి లక్ష్యంగారాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జగిత్యాలజిల్లా గ్రంధాలయ చైర్మన్ సంఘనబట్ల దినేష్ అన్నారు .మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ జగిత్యాల డిపో ఆధ్వర్యంలో ధర్మపురి బస్టాండ్ ఆవరణలో మహాలక్ష్మి ఉచిత ప్రయాణం చేసిన 290 కోట్ల మహిళలు సుమారు పదివేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మపురి మున్సిపాలిటీ చైర్పర్సన్, వేముల నాగలక్ష్మి రాజేష్, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్ లు మాట్లాడుతూ తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా లను అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేశామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఐదుగురు మహిళా ప్రయాణికులను శాలువా కప్పి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ స్వామి,శ్రీనివాస్,ఎస్‌జె రెడ్డిడిపో సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.

# 109 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 31 :** ధర్మపురి మండలంలో సోమవారం అర్ధరాత్రి వీచిన ఈదురుగాలకు అకాల వర్షాల కారణంగా మండలంలో 109 ఎకరాల మొక్కజొన్న,వరి పంటలు నేలవాలి పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి రాజకుమార్ తెలిపారు. మంగళవారం నష్టం వాటిల్లిన పలు గ్రామాలలో వ్యవసాయ విస్తరణాధి కారులు అజయ్ కుమార్,నవ్యలతో కలిసి దోనూర్, నేరెళ్ళ,దమ్మన్నపేట, రాజారాం శివారు గ్రామాలలోని నష్టపోయిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రాథమికంగా మండలంలో మొక్కజొన్న పంట 109 ఎకరాల మేర నష్టం జరిగినట్లు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదించమని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో పంట నష్ట వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం, మార్కెట్ వైస్ చైర్మన్ నర్సింహులు, దమ్మన్నపేట సర్పంచ్ సత్తవ్వ , ఉప సర్పంచ్ గంగాధర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సభ్యులకు నాలుగు కోట్ల దీర్ఘకాలిక రుణాలు

**-సంఘం లాభాల బాటలో ఉంది**
**-పర్సన్ ఇంచార్జ్ షఫీ యొద్దీన్**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ పర్సన్ ఇంచార్జ్ మహమ్మద్ షఫీ యొద్దీన్ అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు కోట్ల దీర్ఘకాలిక రుణాలు సభ్యులకు అందజేశామని మరియు స్వల్పకాలిక రుణాలు అందజేశామన్నారు 680టన్నులు యూరియా సొసైటీ పరిధి గ్రామాలలో అందజేశామన్నారు.అని సంఘం లాభాల బాటలో ఉందని సంఘంలోని గ్రామాలలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందజేస్తామని సంఘంలాభాలలో పయనిస్తుందని అని రైతులందరూ ఆయిల్ ఫామ్ సావు చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి మాజీ సంఘ డైరెక్టర్లు, గుగులతో నరహరి,మాలో శ్రీరామ్,కొంపల్లి కళావతి,అందే గంగవ్వ సభ్యులు కిసాన్ సెల్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి నాయకులు దండు శ్రీనివాస్ గుర్రాల రాజు రైతులు సెక్రటరీ కొండ శశివర్ధన్‌గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా డా.వై.అనూప్‌రావు నియామకం



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మార్చి 31 :** కోరుట్లకు చెందిన డా. వై. అనూప్ రావును భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రకార్యవర్గ సభ్యులుగా నియమించారు.ఈ నియామకాన్ని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు ప్రకటించారు. ఈ సందర్భంగా డా.అనూప్‌రావు తన నియామకానికి సహకరించిన ఇందురు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు యాదగిరి బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు,రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల ప్రెసిడెంట్ పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## తపస్సు ద్వారా ఎవరైనా మోక్షాన్ని పొందవచ్చు

**చురకలు ప్రతినిధి,జగిత్యాల టౌన్,మార్చి 31 :** జీవితంలో తపస్సు ద్వారా ఎవరైనా మోక్షాన్ని పొందవచ్చునీ సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ 22 వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి అన్నారు.భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు ఆధ్వర్యంలో నాయకులు స్థానిక కార్యాలయంలో జైన మత ప్రచారకుడు,24వ తీర్థంకరుడు,అహింస ప్రబోధకుడు అయినా మహావీరుని జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.క్షత్రియ కుటుంబంలో జన్మించినప్పటికీ గృహస్థ జీవితాన్ని వదిలిపెట్టి కఠోరమైన తపస్సు చేసి జ్ఞానాన్ని పొంది మహావీరునిగా పేరుపొందాడని,త్రిరత్నాలను ప్రతిపాదించాడని పవిత్రమైన జీవితం బోధించడనీ తెలిపారు.స్వాతంత్రోద్యమ కాలంలో మహాత్మా గాంధీ ఆవలంబించిన అహింస, సత్యం. శాంతి లాంటి మార్గాలకు మహావీరుడే స్ఫూర్తి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు అక్కిన పెల్లి కాశీనాథం సింగం గంగాధర్ కొత్తకొండ బాలన్న వేముల దేవరాజం నరేందుల శ్రీనివాస్ కండ్లపల్లి రాజేశ్వరరావు తునికి అంజన్న సిరిపురం గంగారాం బాశెట్టి దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో జాప్యం ఎందుకు..?

**-కేంద్రీయ విద్యాలయం రావడం ఎమ్మెల్యేకు ఇష్టం లేదా..?**

**మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31 :** జగిత్యాలకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో జాప్యం ఎందుకని, కేంద్రీయ విద్యాలయం రావడం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కు ఇష్టం లేదా అని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని చల్గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని బిఆర్ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పి చైర్పర్సన్ వసంత మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం మరికొన్ని రోజుల్లో ప్రారంభమవుతుండగా కూడా కేంద్రీయ విశ్వవిద్యాలయానికి స్థల ఎంపికలో స్పష్టత లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో చదువుకోవడం అనేది చాలా గొప్ప అవకాశం అని అలాంటి అవకాశం మన జగిత్యాల నియోజకవర్గ విద్యార్థుల అదృష్టమన్నారు. పేద విద్యార్థులు కూడా గొప్పగా చదువుకోవాలని తల్లిదండ్రులకు కోరిక ఉంటు ఉందని, అలాంటి విద్యకు అడ్డు తలుగుతున్న జగిత్యాల ఫిరాయింపు ఎమ్మెల్యే డా.సంజయ్ అని విమర్శించారు. స్థల ఎంపికలో కూడా రాజకీయం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం వాటిల్లే విధంగా చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలోనే కేంద్ర విశ్వవిద్యాలయం ఉండాలని, అది కూడా ప్రజలందరికీ అందుబాటులో ఉండే చలగల్ గ్రామం ప్రాంతంలోనే ఉండాలన్నారు.జగిత్యాల నియోజకవర్గంలో ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అందించాలని నవోదయ, కేంద్ర విద్యాలయాలు రావాలని మాజీ సీఎం కేసీఆర్ హయాం నుండే ప్రతిపాదించామని, అప్పటి నుంచి జరుగుతున్న ప్రయత్నంలో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయం కల ఫలించడం నిజంగా సంతోషకరమైన విషయమన్నారు. కేంద్రీయ విద్యాలయానికి రాజకీయ రంగులు పూయకుండా విద్యార్థుల జీవితాలకు నష్టం కలగకుండా త్వరగా స్థల ఎంపిక చేసి పనులు కేంద్రీయ విద్యాలయాల్లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఇక్కడ ఎందుకు జాప్యం జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు ఎల్లా రాజన్న, నలువాల తిరుపతి, పూదరి శ్రీను, బాలే చందు, చెట్లపల్లి మోహన్ రెడ్డి, పిండం శ్రీను, బొల్లారపు ముత్యం, మహేష్ గంగారం,ఎండి. షేర్, ఎండి. సైఫ్, నరసయ్య, గంగారం, బొల్లారపు గంగాధర్ రెడ్డి, రంజిత్, సంకీర్తన్, సంజయ్, రవి, గంగారం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వెంకట్ రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31 :** రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని హైద్రాబాద్లోని వారి కార్యాలయంలో కలిసి జగిత్యాల నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గం లో అనేక వంతెనలు చెడిపోయాయని, అదేవిధంగా రామాజీపేట, రాయికల్, పెంబట్ల బ్రిడ్జ్ ల పని పూర్తి అయినా గాని వాటి అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదని, పలు చోట్ల రోడ్లు రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన రోడ్లు కూడా మంజూరు ఇప్పించాలని సారంగాపూర్ పోతారం, జగిత్యాల పోతారం, అంతర్గం నూతన రోడ్లు మంజూరు చేయాలని, నూతనంగా కొన్ని బ్రిడ్జు గోవిందుపల్లి బ్రిడ్జ్, నర్సింగ పూర్ బ్రిడ్జ్, పెరకపల్లి బ్రిడ్జ్, లో లెవెల్ బ్రిడ్జి లు రాయికల్ సారంగాపూర్ మండలంలో బ్రిడ్జి లు ఉన్నాయని, కొత్త వాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకట్రెడ్డి ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్రెడ్డికి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ఎమ్మెల్యే డా. సంజయ్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## విశ్రాంత జీవితం

# ఆనందమయంగా జీవించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 31:** జగిత్యాల జిల్లా కేంద్రం లోని మార్కెట్లో గల శ్రీ శ్రీనివాసంజనేయ భవానీ శంకర దేవాలయంలో పని చేస్తున్న ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ మేడిపెల్లి రాజన్న పద్మావతి పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళాశ్రీఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని,అది వయసుకు మాత్రమే అని మనసుకు ఉండదని, విశ్రాంత జీవితం ఆరోగ్య ఆనందమయంగా జీవించాలని పేర్కొన్నారు. అనంతరం రాజన్న పద్మా వతిలకు వేద పండితుల ఆశీర్వదం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈఈఓ సురేందర్, బ్రహ్మశ్రీ రుద్రంగి గోపాలకృష్ణ,శేషి, గౌరిశెట్టి రాజు,లవకుమార్,గౌరిశెట్టి దేశాయి,మంచాల గోపాల్,రాగి వెంకటేశం,గోలి శ్రీనివాస్,బొడ్ల రాజు,మెడిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐకి సన్మానం




**చురకలు విలేకరి, వెల్గటూర్, మార్చి 31 :** పోలీస్ శాఖలో గత 36 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ప్రస్తుతం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్ఐ సూర్యనారాయణ రాజు ను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ కిరణ్ కుమార్, ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి,వెల్గటూర్ ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్ గ్రామ శివారులో మంగళవారం ఇబ్రహింపట్నం పోలిసులు వాహన తనిఖీ లు చేశారు. ఈసందర్భంగా వాహనదారుల నుండి వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ ,పాత చాలనాలను పరిశిలించి చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీసులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 31 :** జైన మత ప్రచారకుడు,24వ తీర్థంకరుడు మహావీర్ జయంతి వేడుకలను మంగళవారం భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహావీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అరవ లక్ష్మి,నాయకులు చిట్ల గంగాధర్,కాశీనాథం, గంగాధర్,బాలన్న,దేవరాజం,శ్రీనివాస్,రాజేశ్వరరావు,అంజన్న,గంగారాం, దుబ్బరాజం తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మృతికి కారణమైన నిందితునికి పదేళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,మార్చి 31 :** మద్యం మత్తులో నిర్లక్ష్యంగా వాహనం నడిపి ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బీరయ్య అనే వ్యక్తి మృతికి కారణమైన వనం అంజయ్యకు పదేళ్ల జైలుశిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు, సెషన్స్ జడ్జి ఎస్.నారాయణ మంగళవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2013 ఫిబ్రవరి 2న భీరయ్య బీడిలు కొనుగోలు చేసేందుకు నడుచుకుంటూ వెళ్తున్న క్రమంలో రాయపట్నం-ధర్మపురి జాతీయ రహదారిపై సుజికి వ్యాగనర్ కారు నడుపుకుంటూ వచ్చిన వనం అంజయ్య వెనుక నుండి ఢీకొట్టడంతో భీరయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి వనం అంజయ్యను కోర్టు ప్రవేశపెట్టగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నారాయణ నిందితుడైన వనం అంజయ్యకు పదేళ్ల జైలుశిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన సీఐ కోటేశ్వర్, ఏపిపి నర్సయ్య, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు శ్రీధర్, రాజు, కిరణ్ కుమార్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్కు సన్మానం



**చురకలు విలేకరి,ధర్మపురి,మార్చి 31 :** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్గా నూతనంగా నియమితులైన సంగనభట్ల దినేష్ ను మంగళవారం ధర్మపురి మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ల సంఘం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు జాజాల రవీందర్, సభ్యులతో కలిసి మాట్లాడుతూ జిల్లా లో గ్రంథాలయాల అభివృద్ధి కి కృషి చేసి మరిన్ని ఉన్నత పదవులు దినేష్ అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆరికెల్ల సతీష్, జనరల్ సెక్రటరీ గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కోశాధికారి చల్ల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చిలువేరి శ్యామ్, గట్ల శ్రీనివాస్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తోట శంకర్, స్తంభంకాడి రమేష్, జొన్నల నవీన్ పైడి మారుతి బుగ్గారం మండల పాఠశాల కరస్పాండెంట్లు నక్కరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డిపోకు "కొత్త బస్సులు" ఇవ్వండి

**-మంత్రి పొన్నంను కలిసిన కాంగ్రెస్ నేత ప్రణవ్**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, మార్చి 31 :** హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులు కేటాయించాలని కోరుతూ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో అయన మంత్రిని కలిశారు. డిపో పరిధిలో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. హుజురాబాద్ డిపోకు కొత్త బస్సులు ఇస్తామని హామీ ఇచ్చారు. బేతిగల్ నుండి కరీంనగర్,మర్రిపల్లిగూడెం నుండి హైదరాబాద్,జమ్మికుంట నుండి హైదరాబాద్ ఇప్పటికే ప్రారంభమయ్యాయని,మరికొన్ని రూట్లకు కొత్త బస్సులు ప్రారంభం అవుతాయని ప్రణవ్ తెలిపారు. హుజురాబాద్ డిపో డివిజన్ పరిధిలోని వేలాది మంది ప్రయాణికులకు గమ్యస్థానాలకు చేరుస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న మంత్రి పొన్నంను ప్రణవ్ అభినందించారు. రవాణా మంత్రిగా పొన్నం ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారని,ఇటీవల రోడ్డు భద్రతా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని,గ్రామీణ మహిళలకు మహాలక్ష్మి ఎంతగానో ఉపయోగపడుతోందని,చిన్నవ్యాపారాలు చేసుకునే మహిళలకు ఎంతో ఉపయోగ, ప్రోత్సాహకరంగా ఉందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్,గూడూరి స్వామి రెడ్డి, నేరెళ్ళ మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన బ్రెయిన్ సర్జరీ సక్సెస్

**-బ్రెయిన్ అన్యురిజంపై విజయం, రోగికి పునర్జన్మ ప్రసాదించిన న్యూరో సర్జన్లు**




**చురకలు ప్రతినిధి,హనుమకొండ మార్చి 31 :** ఆకస్మికంగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని నిర్లక్ష్యం చేయడం ప్రాణాంతకం కావచ్చునని మలక్‌పేట యశోద హాస్పిటల్ వైద్యులు హెచ్చరించారు. అత్యంత క్లిష్టమైన 'బ్రెయిన్ అన్యురిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగిలిపోవడం) సమస్యతో ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక 49 ఏళ్ల వ్యక్తికి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి వైద్య బృందం ప్రాణాలను కాపాడింది. మంగళవారం రోజున హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తీవ్రమైన తలనొప్పితో ఆసుపత్రిలో చేరిన రోగికి పరీక్షలు నిర్వహించగా,మెదడులోని ప్రధాన రక్తనాళం ఉబ్బి(అన్యురిజం) పగిలిపోవడం వల్ల రక్తస్రావం (Hemorrhage) జరిగినట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ నేతృత్వంలోని వైద్యబృందం తక్షణమే స్పందించింది. అన్యురిజం నిర్మాణం సంక్లిష్టంగా ఉండటంతో సాధారణ పద్ధతులు సాధ్యం కాలేదు. దీనితో వైద్యులు 'ఓపెన్ బ్రెయిన్ మైక్రో సర్జికల్ క్లిప్పింగ్' నిర్వహించాలని నిర్ణయించారు. టైటానియం క్లిప్‌ను ఉపయోగించి పగిలిన రక్తనాళాన్ని విజయవంతంగా మూసివేసి, మెదడుకు రక్త ప్రసరణను పునరుద్ధరించారు. ఈ చికిత్సలో డాక్టర్ వంశీ రెడ్డి బృందం కీలకపాత్ర పోషించింది. అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగి ఎటువంటి నరాల సంబంధిత లోపాలు లేకుండా వేగంగా కోలుకున్నారు. సర్జరీ జరిగిన కేవలం ఐదు రోజుల్లోనే రోగి స్వయంగా నడుచుకుంటూ డిశ్చార్జ్ కావడం విశేషం. మలక్‌పేట యశోదలో అందుబాటులో ఉన్న 24/7 న్యూరో క్రిటికల్ కేర్ వసతుల వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 31 :** వీణవంక మండలం చల్లూరు గ్రామంలో మంగళవారం గ్రామస్తుల సహకారంతో 13 సీసీ కెమెరాలు పోలీసులు ఏర్పాటు చేయగా కరీంనగర్ అడిషనల్ డిసిపి వెంకట రమణ (అడ్మిన్),హుజురాబాద్ ఏసిపి మాధవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామస్తులు సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తో నేరాల నియంత్రణ ఎంతో ఉపయోగ పడుతుంది. శాంతి భద్రతల విఘాతం కలవకుండా ఉపయోగ పడుతుంది. పదిమంది చేసే పని ఒక సిసి కెమెరా చేస్తుందనీ తెలిపారు. సిసి కెమెరాలు కేసు చేదించడంలో ఉపయోగపడుతుంది. గ్రామస్తులు రూ.. 1,70,000 విలువ గల13 కెమెరాలు ఏర్పాటు చేయడంతో వారినీ డిసిపి అభినందించారు. అలాగే మండలంలోని చల్లూరు గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వెహికల్ షోరూమ్ నసీరుద్దీన్ ఆధ్వర్యంలో వేసవి దృష్ట్యా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కరీం నగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ (అడ్మిన్) రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. వారినీ అభినందించారు



. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ,ఎస్ఐ తిరుపతి, సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ ఫసియుద్దీన్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎల్క పెల్లి లక్ష్మణ్, సోహెల్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సునీల్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31 :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గనికి చెందిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి ని బీజేపీ రాష్ట్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమించడం జరిగింది., తన పై నమ్మకంతో రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన బాధ్యత కి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని, తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షు



లు, మరియు ప్రతి ఒక్కరికి పేరు పేరు నా కృతజ్ఞతలు తెలుపుతునని సునీల్ రెడ్డి వెల్లడించారు, కార్యకర్తలలో మరింత నూతన ఉత్సాహం కలిగిందని, రానున్న రోజుల్లో బీజేపీ పార్టీ ని మంథని నియోజకవర్గం లో మరింత బలోపేతం చేస్తాని సునీల్ రెడ్డి అన్నారు. సునీల్ రెడ్డి నియామకం పట్ల జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చ గిరి రాము, మండల బిజెపి అధ్యక్షుడు కొయ్యడ సతీష్ మటశంకర్, జంగేపల్లి అజయ్.ల, మల్లారపు అరుణ్, తోపాటు పలువురు శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 31 :** వీణవంక మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా సరిపడ కోరం లేనందున సమావేశం వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని త్వరలోనే తెలియజేస్తామని అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రకాష్ రెడ్డి,సిబ్బంది,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో 52వేల చెక్కు పంపిణి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామానికి చెందిన మల్లవరం చంద్రారెడ్డికి 52వేల రూపాయల చెక్కును సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం మంగళవారం అందజేశారు. ఉపాధి హామీ పథకంలో చంద్రారెడ్డి పాశువుల పాక నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు 52000రూపాయల చెక్కును గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఎక్కల దేవి మహేష్ యాదవ్ బిజిలి దేవయ్య ఎర్ర సంతోష్ గౌడ్ రాజు భాయి బంక జమున తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు లాభాలు

**-కోరుట్ల బస్టాండ్‌లో ప్రత్యేక కార్యక్రమం**



**చురకలు ప్రతినిధి కోరుట్ల,మార్చి 31 :** కోరుట్ల బస్టాండ్‌లో డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం విజయాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి సుమారు 10,000 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా మహిళా మణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్,మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత-గంగాధర్ హాజరయ్యారు. వారికి డిపో మేనేజర్ మనోహర్ ఫ్రూట్ బొకేలు,శాలువాలతో సత్కరించి ఘనంగా అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన అతిథులు మహాలక్ష్మి పథకం ప్రయోజనాలను వివరించారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో నిరంతరం ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి, ఎడ్ల జలజ రమేష్,మహిళా ప్రయాణికులు,ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలన మీద ప్రజలు విరక్తి చెందారు

**-రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ కోల్పోయింది**

**-సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవితక్క కొత్త పార్టీ**

**-తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ సతీష్ కుమార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** తెలంగాణ రాష్ట్రంలో పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలన మీద ప్రజలు విరక్తి చెంది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తేరెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాధరణ కోల్పోయిందని రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ జాగృతి ఉపాధ్యక్షులు వరద సతీష్ అన్నారు.ఈ సందర్భంగా వరద సతీష్ మాట్లాడుతూ జిల్లాలోని గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కూరసురేష్ బొమ్మవరం రంగారావు ఎర్ర నరసయ్య ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన బాయికాడి ఆంజనేయులు కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన కులేరు వినయ్ ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన అంకని ప్రభుదాస్ మోహిని కుంట గ్రామానికి చెందిన ఎడ్ల రమేష్ సిరిసిల్ల పట్టణంలోని బివైనగర్‌కు చెందిన గుంటుక సంపత్ వేములవాడ పట్టణ కేంద్రానికి చెందిన తోట కనకయ్యతో పాటు 50మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు తెలంగాణ జాగృతి రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దండెం ఆనంద్ పిలుపు మేరకు తెలంగాణ జాగృతి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు వరద సతీష్ కుమార్ కదిరే భాస్కర్ గౌడ్,పూసల వినయ్,ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క కండువా కప్పి తెలంగాణ జాగృతి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భం గా జిల్లా ఉపాధ్యక్షులు వరద సతీష్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క తెలంగాణ రాష్ట్ర సమస్యలపై చేస్తున్నటువంటి పోరాటం సామాజిక తెలంగాణ ధ్యేయంగా రాష్ట్ర సమస్యలపై అనేక పోరాట కార్యక్రమా లకు ఆకర్షితులై ఏప్రిల్ 25 నాడు కొత్త పార్టీ పెడుతున్న సందర్భంగా రాజన్న సిరిసిల్లలోని చాలామంది యువతీ యువకులు వివిధ పార్టీలకు చెందిన నాయకులు జాగృతిలో రాబోయే రోజుల్లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు సందర్భంగా రాష్ట్రంలోని యువతీ యువకులు గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలు జాగృతి కవితక్క వైపు చూస్తూ కొత్త నాయకత్వాన్ని కోరుకుం టున్నారు కవితక్క చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై చాలామంది యువతీ యువకులు రాబోయే రోజుల్లో తెలంగాణ జాగృతిలో చేరుతారని తెలియజేస్తూ ఈ జాయినింగ్ కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు నూనె మల్లేష్ యాదవ్ ఒరుసు అశోక్ అనిల్ రమేష్‌లు పాల్గొన్నారు.

# ప్రజల ఆదరాభిమానాలు పొంది పిహెచ్ఎంగా ఉద్యోగ విరమణ

**-ఉద్యోగంలో చేరాక ఉద్యోగ విరమణ చేయడం ఓ భాగమే**

**-విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండాడి లింగారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** ఏఎన్ఎంగా ఉద్యోగంలో చేరి ప్రజల ఆదరాభిమానాలు పొంది పిహెచ్ఎంగా రజని ఉద్యోగ విరమణ చేస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండాడి లింగారెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మం డల కేంద్రంలోని సాధు వెంకట్రెడ్డి ఫంక్షన్ హాల్లో పిహెచ్ఎన్ రజని అమరేందర్ రెడ్డి మంగళవారం ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేసిన పిహెచ్ఎన్ రజిని అమరేందర్ రెడ్డిలను సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్య క్రమంలో పాల్గొని వారిని పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భం గా విశ్రాంతి ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండాడి లింగారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగంలో ఓ భాగమేనన్నారు.1989 సంవత్సరంలో గర్జన పెల్లి సబ్ సెంటర్కు ఏఎన్ఎంగా ఉద్యోగంలో చేరారు.అక్కడ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎల్లారెడ్డిపేట ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు ఏఎన్ఎమ్‌గా బదిలీ అయ్యారు అక్కడ 10 సంవత్సరాలు పని పూర్తిచేసి ప్రజల ఆధారాభి మానాలు పొందారు.హెల్త్ విజిటర్ ప్రమోషన్ పొంది తంగళ్ళపల్లి పిఎస్ కు బదిలీ అయ్యారు.అక్కడినుండి ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలాల లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి హెల్త్ విజిటర్గా 2 3 గ్రామాల్లో హెల్త్ వర్క్ చేసింది చిన్న పిల్లలకు పోలియో టి పి టి వ్యాక్సిన్ వైలెంట్‌గా మంచి సర్వీస్ చేసింది.అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా పంద్రాగస్టు రోజు బెస్ట్ ఏఎన్ఎమ్‌గా అవార్డు అందుకుంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి సంఘం ప్రతినిధులు అంజిరెడ్డి, రావుల లింగారెడ్డి రావుల ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఓ ఐ కమిటీ సభ్యులతో సి అండ్ ఎండి సమావేశం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 31 :** మంగళవారం రోజున మన గౌరవ సిఁడ ఎండి మరియు డైరెక్టర్ ఓపి, డైరెక్ట, డైరెక్టర్‌తో సింగరేణి భవన్‌లో సీఎం ఓ ఐ కమిటీ సభ్యులతో సమావేశం జరిగినది.ఇట్టి సమావేశము లోసీఎం ఓఏఐ కమిటీ అభ్యర్ధన మేరకు ,ఈ క్రింది సమస్యల పై సి అండ్ ఎండి తమ నిర్ణయం తెలియజేశారు.పే ఆప్-గ్రేడేషన్ గురించి స్టడీ చేయడం కొరకు కమిటీని ఏర్పాటు చేసి త్వరలో సిఐ ఎల్‌కు పంపించ దానికి ఆదేశించారు.పి ఆర్ పి బకాయిలు చెల్లించుట గురించి ముఖ్యమంత్రి కార్యాలయంలోని కార్యదర్శిని త్వరలో కలిసి చెల్లింపులు త్వరగా అయ్యేటట్లు చూస్తానని తెలియజేశారు.మిగిలిన ఇతర సమస్యలను పరిష్కరించ దానికి త్వరలో స్ట్రక్చర్స్ మీటింగ్ నిర్వహించి చర్చించి పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ సమావేశములో సీఎం ఓఏఐ ఎస్సీసీఎల్ బిఈసి ప్రసిడెంట్ శ్రీ. టి.లక్ష్మిపతి గౌడ్ గారు,ప్రధాన కార్యదర్శి.శ్రీ పెద్ది నరసింహులు సంయుక్త ప్రధాన కార్యదర్శి, రాజగోపాల్,కోశాధికారి, నరేష్,ఆర్ జి -1,ఏరియా కార్యదర్శి శ్రీ కోల మల్లేశం ఆర్ జి త్రీ ఏరియా ప్రసిడెంట్ కోల శ్రీనివాస్ భూపాలపల్లి ఏరియా ప్రెసిడెంట్,నజీర్ మణుగూరు ఏరియా కార్యదశి మదన్నాయక్ ఎల్లందు ఏరియా ప్రెసిడెంట్ శివ, స్టాఫ్ ఏరియా ప్రెసిడెంట్,పంతుల,ఏరియా ప్రెసిడెంట్ కె.వి.రెడ్డి మందమరి ఏరి యా ప్రెసిడెంట్ రమేష్ బెల్లంపల్లి ఏరియా సంయుక్త కోశాధికారి మురళీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సి&ఎండి కి,అందరూ డైరెక్టర్‌లకు మరియు జిఎంసిడిఎన్‌కు హృదయపూర్వక ధన్య వాదములు మరియు కృతజ్ఞతలు తెలియజేసినారు.



## బాలిక వైద్యానికి 1.20 లక్షలు సాయం

**-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్**



ఫేస్ బుక్ పోస్టు కు స్పందించిన సామాజిక మిత్రులు బోన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేద బాలికకు రూ.1.20 లక్షలు సాయం అందించి అండగా నిలిచారు.నిజామాబాద్ జిల్లా,వేల్పూర్ మండలం,అమీనాపూర్ గ్రామానికి చెందిన ఈరవేణి లత- భూపతి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. పెద్దకూతురు మాధురి (14) గత కొన్ని నెలల నుండి క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతుంది.లతకు కొంత కాలం నుండి తన భర్త భూపతి తో మనస్పర్ధలు ఏర్పడడంతో ఇద్దరు కూతుళ్లతో కలిసి తన తల్లిండ్రుల ఇంటి వద్ద ఉంటుంది. కూతురు వైద్యం కోసం లత ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతుండగా ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ వీధి దీనస్థితిని తెలుసుకుని మార్చ్3న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం కోరాడు.ఫేస్‌బుక్ పోస్ట్‌కు స్పందించిన ఎన్నారైలు 1.20 లక్షలు లత బ్యాంక్ ఖాతాకు సాయం అందించారు. దాతలు అందించిన విరాళాలతో బాలికకు వైద్యం అందిస్తున్నారని రమేష్ తెలిపాడు.

## నిన్నటి వర్షానికి పంట నష్టం





**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 31 :** కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కురిసిన భారీ వర్షాలకు పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగమణి మాట్లాడుతూ ప్రాథమిక అంచనాల ప్రకారం 260 ఎకరాల్లో వరి 45 ఎకరాల్లో మొక్కజొన్న 510 ఎకరాల్లో మామిడి పంటలు నష్టపోయినట్లు తెలిపారు ఈ నివేదికను జిల్లా స్థాయి అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు ఈ పరిశీలన కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నరేష్ రాఘవేంద్ర ఫహీమా శ్రీహరి తదితరులు పాల్గొన్నారు అలాగే సంగెం ఏకీన్పూర్ గ్రామాలకు చెందిన రైతులు కూడా హాజరయ్యారు.

## పాత్రికేయునికి సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 31 :** కమాన్‌పూర్ మండల సీనియర్ పాత్రికేయుడు జబ్బార్‌ఖాన్‌ను రామగిరి మండలం బేగంపేట వద్ద కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య మంగళవారం సన్మానించారు. ఇటీవల జబ్బార్ ఖాన్‌కు తార ఆర్ట్స్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు అవార్డు అందజేయడం జరిగింది.దీంతో జబ్బార్ ఖాన్‌ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ నైజం

**-హరీష్ రావు నోట ప్రతి రోజు అబద్ధాలే**
**-అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్‌లకే ఎక్కువ సమయం**
**-ప్రతి ఎన్నికల్లో ఓటమితో నైనా జ్ఞానోదయంకానీ బీఆర్ఎస్ నాయకత్వం**
**-ప్రభుత్వ విప్ విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31 :** తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అత్యధిక సమయం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకే ఇచ్చినప్పటికీ తమ గొంతు నొక్కారని ఆ పార్టీ నేత హరీష్ రావు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిశాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు..తెలంగాణ అసెంబ్లీ సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో తెలంగాణ ప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ....కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజలు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నా బీఆర్ఎస్ కు మాత్రం జ్ఞానోదయం జరగడంలేదని విమర్శించారు.అసెంబ్లీలో తాము గొంతు నొక్కితే అసెంబ్లీ రికార్డుల ప్రకారం 4గంటల16 నిమిషాలు ఎలా మాట్లాడారని విజయ రమణారావు హరీష్ రావును ప్రశ్నించారు. హరీష్ రావు నిజాయితీ ఏమిటో ఈ లెక్కలే చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం అబద్దాలాడడం లోనూ దిగజారి పోయారని ఆయన వాక్యాన్నించారు. అబద్ధాలు ఆడితేనే బతికేస్తాయికి హరీష్ రావు చేరారని అన్నారు.అసెంబ్లీలో కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వివరించారు.కేటీఆర్, హరీష్ రావులు ఇద్దరు కలిసి దాదాపు 6:00 గంటలు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు,సీఎం కంటే మూడు గంటలు వీరే ఎక్కువగా మాట్లాడినట్టు అసెంబ్లీ రికార్డులే తెలుపుతున్నాయని విజయ రమణారావుగారు వెల్లడించారు. అయినప్పటికీ తమ గొంతు నొక్కారని బీఆర్ఎస్ నేతలు పేర్కొనడం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీని గాంధీభవన్‌గా మార్చారని అనడం నీతి బాహ్యమని విజయ రమణారావు మండిపడ్డారు. ప్రతిపక్షాల కే మూడు గంటలు ఎక్కువగా మాట్లాడే అవకాశం కల్పించడం రాష్ట్ర ప్రయోజ నాల కోసమా.. లేక గాంధీభవన్ గా మార్చినట్టా.. ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు.రోజు రాత్రి 10 నుండి అర్ధరాత్రి వరకు కూడా అసెంబ్లీ నడిచిన రోజులు ఉన్నాయని అన్నారు. ఇలా ప్రజా సమస్యల కోసం అసెంబ్లీని నడిపితే దిశా దశ లేని రీతిలో నడిపారని అనడం కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే అని పేర్కొన్నారు. అన్ని పద్దుల మీద సమగ్ర చర్చ జరిగిందని, అన్ని పద్దులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం చివరలో వాకౌట్ చేసి వెళ్లిపోవడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందని చెప్పారు. గత 10 ఏళ్లలో అసెంబ్లీలో కెసిఆర్, కెటిఆర్ చేసిన ప్రసంగాలు కూడా ఎథిక్స్ కమిటీకి పంపాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఘోర ఓటమి చెందినప్పటికీ ఆ పార్టీకి జ్ఞానోదయం జరగడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జి లేదా హౌస్ కమిటీతో మైనింగ్ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేయడంలో అర్థం లేదన్నారు. ముఖ్యమంత్రి సిబి సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించినప్పటికీ ఎందుకు అంగీకరించడం లేదని విజయ రమణారావు ప్రశ్నించారు. కవిత జైలులో ఉన్నప్పుడు బిజెపి నేతల కాళ్లు పట్టుకోవడానికి ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన కేటీఆర్, హరీష్ రావులు ఈరోజు రాష్ట్రాన్ని 10 ఏళ్లపాటు దోచుకున్న ఆస్తుల పంపకంలో తేడాలు రావడంతో కొట్లాడుకుంటున్నారని చెప్పారు. వీరి ధ్యాసంతా అక్రమార్చన కోసమే కానీ ప్రజల కోసం కాదని, ప్రజా ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం అంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల కోసమే అసెంబ్లీని కుదించారని విమర్శించడం సబబు కాదన్నారు, గతంలో టిఆర్ఎస్ కంటే ఎక్కువగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని ఆయన స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా అనగదొక్కారని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత బట్టి విక్రమార్క కు ఆ హోదా దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దళితుడిని ప్రతిపక్ష నాయకుడుగా ఉండకుండా చేశారని, ఈరోజు అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందుకే అసెంబ్లీ సమావేశాలను రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ విప్ విమర్శించారు.రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధి కారంలోకి వస్తుందని స్పష్టం చేశారు.


# డంపింగ్ యార్డ్ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తాం

**-హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని**
**-డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 31 :** హుజురాబాద్ పట్టణ శివారులోని సిరిసపల్లి సమీపంలో ప్రభుత్వం ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ను రద్దు చేయించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అన్నారు.మంగళవారం ఆమె స్థానిక కౌన్సిలర్లతో కలిసి డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే డంపింగ్‌యార్డ్ రద్దు అంశంపై మున్సిపాలిటీలో ఏకగ్రీవ తీర్మానం చేసామని తెలిపారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం జరిగితే స్థానిక పట్టణంతో పాటు గ్రామాల్లో కాలుష్యం పెరిగే అవకాశం ఉందన్నారు.ప్రజలు ఈ విషయమై ఆందోళన చెందుతున్నా రని, తాను ప్రభుత్వంపై ఈ అంశంలో తమ పార్టీ నేత వొడితల ప్రణవ్ ద్వారా ఒత్తిడి తెస్తామని తెలిపారు.ఇటీవల ప్రణవ్ కూడా జేఏసీ శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారని, ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ ఇల్లంతకుంటకు వచ్చిన సందర్భంగా స్థానిక జేఏసీ నేతలతో కలిసి సమస్యను విన్నవించారని గుర్తు చేశారు.డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని తీవ్రంగా తమ వ్యతిరేకిస్తున్నామని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని స్పష్టం చేశారు.హుజురాబాద్ కాలుష్య రహిత, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ పని చేస్తామని అన్నారు. డంపింగ్ యార్డ్‌తో ముఖ్యంగా చిన్నపిల్లలు, శిశు వులు,మహిళలు,వృద్ధులు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. భారీగా ఇతర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలు, అక్కడినుండి వచ్చే ప్రాణాంతకమైన చెత్త, వ్యర్థాలు,అలాగే చెత్తను కాల్చి వేయడం వల్ల వచ్చే బూడిద కాలుష్యా న్ని ఎక్కువ చేసే ప్రమాదం ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై డంపింగ్ సమస్య పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని చైర్పర్సన్ సుహాసిని స్పష్టం చేశారు.



## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31 :** రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ.ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పిఆర్టియూ టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు,యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ స్కూల్ అసిస్టెంట్ గవర్నమెంట్ హై స్కూల్ ఖాజీపూర్ జగిత్యాల ఉద్యోగ విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం-ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం మహమ్మద్ అబ్దుల్ లతీఫ్ సేవలను కొనియాడి, లతీఫ్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హఫీజ్, మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,రహీం,జమైతే ఇస్లామీ హిందూ జగిత్యాల జిల్ల అధ్యక్షులు షోయబ్ ఉల్లా హక్,ఫహీమ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఖతీబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నేలకొరిగిన పంటలు



**చురకలు విలేకరి,మల్లాపూర్,మార్చి 31 :** మల్లాపూర్ మండలంలో సోమవారం అర్ధరాత్రి ఈదురుగాలులతో కురిసిన వర్షానికి పలు గ్రామాల్లో రైతులు వేసిన మొక్కజొన్నతోపాటు ఇతర పంటలు నెలకొరిగాయి. అలాగే మామిడి తోటలో ఈదురుగాలులకు మామిడి కాయలు నెలరాళాయి. దీంతో చేతికొచ్చిన పంటలు ఆకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## మంత్రి అడ్లూరికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 31 :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను తెలంగాణ డిఎంసి డిఎం శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎండీ బషీర్,మద్దుల గోపాల్ రెడ్డి లు మంగళవారం సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరిని శాలువాతో సన్మానించారు.

## మంత్రి అడ్లూరి జన్మదినం సందర్బంగా బొకేలు,శాలువాలు, కేకులు వద్దు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 31 :** రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం మంత్రిని కలవడానికివచ్చే నాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు ఎటువంటి బొకేలు, శాలు వాలు,కేకులు తీసుకురావద్దని మంత్రి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడు దల చేశారు.పార్టీశ్రేణులు,అభిమానులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు.

మంత్రి అడ్లూరి చొరవతో...

# సీఎంఎస్టీఈఐ పథకానికి నిధులు విడుదల

**-మంత్రిని సన్మానించిన లబ్ధిదారులు**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 31 :** గిరిజన యువ పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎం ఎస్టీఈఐ పథకం కింద నిలిచిపోయిన ప్రాజెక్టులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి చొరవతో ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో తిరిగి ఊపిరి పోసుకుంది. దాదాపు రెండున్నరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను విడుదల చేయడంతో లబ్ధిదారులజీవితాల్లో కొత్త ఆశలు చిగురించాయి.దీనితో యువ పారిశ్రామిక వేత్తల ప్రాజెక్టులు పట్టాలు ఎక్కనున్నాయి. సీఎం ఎస్టీఈఐ పథకం పరిధిలో రాష్ట్ర వ్యాప్తం గా 200 మంది అభ్యర్థులు ఎంపికఅయ్యారు.అందులో 18 మంది లబ్ధిదారులకు తుది ప్రొసీడింగ్స్అందజేశారు.ప్రాజెక్టుల గ్రౌడింగ్ కు అవసరమైన సబ్సిడీ విడుదల ఆలస్యం కారణంగా లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.50కోట్లలో భాగంగా ఒక త్రైమాసికానికి సంబంధించిన రూ.12.30 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. రూ. 8.16 కోట్లు 18 మంది లబ్ధిదారులకు సబ్సిడీగా అందజేశారు.పథకంలోప్రాజెక్ట్ ఆర్థికనిర్మాణవ్యయంలో 35శాతం సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుండగా,55 శాతం బ్యాంకు రుణం,10శాతం లబ్ధిదారుడి వాటా చెల్లించాలి. సబ్సిడీ విడుదలతో నిలిచిపోయిన ప్రాజెక్టులు ముందుకుసాగి ఎంపికైన యువతతో పాటు మరికొంత మందికి ఉపాధి మార్గాలు కలిగే అవకాశాలున్నాయి. ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న నిధులు విడుదల కావడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీభట్టివిక్రమార్క, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకోవడంతో సమస్య పరిష్కారం కాగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంగళవారం సచివాలయం లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపడంతో పాటు సన్మానిం చారు. గిరిజనయువత స్వయంఉపాధి దిశగా ముందు కు సాగేందుకు ఇది ఒక కీలక అడుగని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనతో రానున్న రోజుల్లో గిరిజనులు ఆర్థిక అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని అవసరమైన నిధులు విడుదల చేస్తుందని మంత్రి అడ్లూరిస్పష్టంచేశారు.ఇందులో భాగంగా యువ పారిశ్రామిక వేత్త తేజావత్ ప్రవీణ్ కుమార్ తన అనుభవాన్ని వెల్లడిస్తూ, వ్యవసాయ ఆధారిత వ్యాపారాన్ని స్థాపించాలనే సంకల్పం తో ముందుకొచ్చినప్పటికీ, రెండున్నర సంవత్సరాలుగా నిధులు లభించకప్రాజెక్టు నిలిచి పోయిందన్నారు. తాజాగా ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేయడంతో తమ ప్రాజెక్టు కు ముందుకు తీసుకు వెళ్తామని తెలిపారు. గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళిన వెంటనేస్పందించిముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించడంలో కీలకపాత్ర పోషించారనిపేర్కొన్నారు. ఆయన సహకారం తమలాంటి యువపారిశ్రామికవేత్తలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైకోర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ సంతోష్, జిఎం శంకర్ రావు,స్టేట్ మిషన్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్, డిజిఎం రవి కుమార్ ఇతర అధికారులుపాల్గొన్నారు.





ఎన్నికల వ్యయం వివరాలు ఇవ్వం..

# ఏం చేస్తారో.. చేసుకోండి..

**-విస్మయాన్ని కలిగిస్తున్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ వ్యవహారం**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, మార్చి 31 :**

హుజురాబాద్ మున్సిపాలిటీలో ఎన్నికల నిర్వహణ పేరిట నిధుల దుర్వినియోగం జరిగినట్టు "చురకలు" దినపత్రికలో మంగళవారం ప్రచురితమైన వార్త స్థానికంగా సంచలనం సృష్టించడంతో పాటు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలలో పోలిస్తే.. హుజురాబాద్లో మున్సిపల్ ఎన్నికల ఖర్చు తడిసిమోపెడైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇతర మున్సిపాలిటీల్లో 20 నుండి 30 లక్షలు ఖర్చు చేస్తే.. హుజురాబాద్లో మాత్రం ఈ ఖర్చు రూ.60 లక్షలు దాటినట్లు తెలుస్తోంది. ఎన్నికల వ్యయం వివరాలు ఇవ్వాలని కమిషనర్ ను కోరగా అయన ఇందుకు నిరాకరించారు. పేపర్లో రాసారు కదా.. ఎన్నికల వ్యయం వివరాలు ఇవ్వం.. ఏం చేసుకుంటారో.. చేసుకోండి... కలెక్టర్‌కు..అడిషనల్ కలెక్టర్కు చెప్పుకోండి.అంటూ అయన నిర్లక్ష సమాధానం ఇస్తున్నారు.బాధ్యతాయుతమైన ఉద్యోగంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ ప్రజాధనానికి సంబంధించిన విషయాన్ని పాత్రికేయు లు అడిగితే నిరాకరించడం విస్మయాన్ని కలిగిస్తోంది.

# దీర్ఘకాల సేవ అనంతరం ఘన వీడ్కోలు



**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష -జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి),మార్చి 31 :** దీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగుల పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం రంగంపల్లి లోని సాయి గార్డెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ అధికారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,30 నుంచి35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారి కు తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడంలో పంచాయతీ అధికారి కీలక పాత్ర పోషించారని, కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తూ బాధ్యతలను నెరవేర్చే వారని కలెక్టర్ గుర్తు చేశారు.పదవి విరమణ తర్వాత కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వానికి తమ సూచనలు సలహాలు అందజేస్తూ సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షం...అపార నష్టం

**-గాలి బీభత్సం...! -పలు చోట్ల నేల వాలిన వరి ,నువ్వు పంటలు -గాలి బీభత్సంకు రాలిన మామిడి కాయలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (31) :** అన్నదాతలు అరుగాలం శ్రమించి పండిచిన పంటలు అకాల వర్షం తో నిట మునిగి అపార నష్టం జరిగింది.జగిత్యాల జిల్లా ఇబ్రహిం పట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటికోండాపుర్,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్, ఇబ్రహింపట్నం గ్రామలలో మంగళవారం తెలవారు జామున గాలివాన విచిన వడగల కు పంటలు గాలికి ఓరిగిగాయి.నువ్వు,వరి పంటలు ,పసుపు కూప్పలు తడిసాయి,పలు చోట్ల రాళ్ళ వాన కురిసింది.మామిడి కాయలు నెల రాలయి,పలు విధ్యుత్ వైర్లు చెట్లు కోమ్ముల విరిగటం తో నేలకోరిగి మండలం లో బారి నష్టం జరిగింది. విద్యుత్ కు నాలుగు గంటల పాటు అంతరాయం కలిగింది.సిబ్బంది అప్రమతతో వైర్లను సవరించి మరమ్మతులు చేసే విద్యుత్ సరఫరాను చేశారు.









